ఈ టైటిల్ చూడగానే ఇదేదో ఆస్కార్ అవార్డ్ పొందిన హాలీవుడ్ ఇంగ్లీష్ సినిమా కథ అనుకుంటే మీరు పప్పులో కాలేసినట్లే. ఇది అసలు సిసలు పదహారణాల తెలుగు కథ.

* * *

క్రీ॥శ॥ 2034 సంవత్సరం.

సమయం అర్థరాత్రి వేళ.

రాష్ట్ర రాజధానిలోని ఓ హాస్పెటల్లో...

అప్పుడే తీసుకొచ్చిన మూడేళ్ళ బాబుని డాక్టర్ పరీక్షిస్తున్నాడు. బాబు చెంపలు రెండూ బూరెల్లా పొంగి వున్నాయి. వాటిమీద కన్నీటి చారిక.

కొద్దిదూరంలో ఆ బాబు తల్లి ఆవేశంతో ఊగిపోతోంది. నలుగురు మనుషులు ఆమెను ఒడిసి పట్టుకున్నారు.

“ఒరే...నిన్ను చంపేస్తానురా..నువ్వు బతక్కూడదు. నలుగురిలో నన్నెంత అవమానాల పాల్జేసావురా...ఉండు నీపని చెబుతా...” అంటూ ఆ పసివాడి మీదకు లంఘించి రాబోయింది. డాక్టరు వెంటనే ఆ తల్లిని ‘ఇ.పి. వార్డు’లో చేర్చమని ఆర్డరు జారీచేసాడు.

ఆయన అంతలా చెప్పినా అక్కడున్న వార్డు బోయ్‌లు కదలకుండా నిల్చున్నారు.

“ఏమయింది మీకు చెప్పింది వినబడ్లేదా?” కసురుకున్నారు డాక్టరుగారు.

“అదేం కాదు సారు....మీరు చెప్పిన ఇ.పి. వార్డులో బెడ్స్ ఖాళీల్లేవు” నీళ్ళు నములుతూ చెప్పారు హాస్పిటల్ స్టాఫ్.

“బెడ్స్ ఖాళీ లేకపోతే కింద పడుకోబెట్టండి. క్విక్....” మరోసారి అరిచాడు డాక్టర్.

ఆ మహాతల్లి ఎక్కడ బాబుని చంపేస్తుందోనని హడలిపోతున్నాడాయన.

* * *

రాత్రి రెండు గంటలయింది. డాక్టర్ అవిశ్రాంతంగా పేషంట్లను చూస్తూనే ఉన్నాడు.

మళ్ళీ అంబులెన్స్ వచ్చింది.

ఈసారి అంబులెన్స్ లోనుండి దిగింది నాలుగేళ్ళయినా నిండని పసిపాప.

పేము బెత్తం దెబ్బలతో చేతులు రక్తాలు కారుతున్నాయి. వెక్కి వెక్కి ఏడుస్తోందా పసిపాప. ఆ పాప వెనకాలే పాప తండ్రి కాబోలు గొంతు చించుకొని అరుస్తున్నాడు.

“ఒసే....దొంగముండా వేలు తగలేసి చదివిస్తోంది అలగా జనం మాట్లాడే భాష మాట్లాడ్డానికి కాదే...” ఆవేశంగా పాప గొంతు నులమడానికి ముందుకు ఉరికి రాసాగాడు.

పక్కనున్న హాస్పటల్ సిబ్బంది అతన్ని గట్టిగా పట్టుకొని ‘ఇ.పి. వార్డు’లో చేర్పించారు.

* * *

ఆరకంగా గాయాల పాలైన పసి మొగ్గల సంఖ్య రోజురోజుకీ పెరుగుతూనే వుంది. అలాగే వాళ్ళను హింసించే తల్లిదండ్రుల సంఖ్య కూడా పెరుగుతూనే వుంది.

ఈ పరిస్థితి కేవలం నగరాలకే




**యం. ఉదయభాను**

# ఇంగ్లీష్ పేషెంట్

పరిమితం కాలేదు. చిన్న చిన్న పల్లెల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొని వుంది. మొత్తం రాష్ట్రమంతటినీ ఓ మహమ్మారిలా పట్టి పీడిస్తున ఈ పరిస్థితులను చర్చించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే తమ ప్రభుత్వం పడిపోయే అవకాశం ఉంది కనుక ప్రభుత్వం కళ్ళు తెరచి రాష్ట్ర ప్రజలను పట్టి పీడిస్తున్న ఈ కొత్త జాఢ్యానికి మందు కనుక్కోవాలని ప్రయత్నాలు ప్రారంభించింది.

మరునాడు ఓ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వాళ్ళు కూడా ఆ సమావేశంలో పాల్గొంటున్నారు.

* * *

అదో ఫైవ్‌స్టార్ కార్పోరేట్ హాస్పిటల్.

విశాలమైన కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన డాక్టర్లతో ఆ హాలు కిక్కిరిసి వుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆరోగ్యమంత్రి కూడా ఆ సమావేశంలో పాల్గొంటున్నారు.

ముందుగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ హెల్త్ అసోసియేషన్ సెక్రటరీ డా॥బి.ఎల్.గం లేచి ఉపన్యాసం ప్రారంభించాడు ఇంగ్లీషులో. "రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు ఘోరంగా ఉన్నాయి. మూడు, నాలుగు సంవత్సరాలలోపు వయసు పిల్లలపైనే ఈ దాడి జరుగుతోంది. నేటి ఆధునిక కాలంలో రకరకాల కొత్త జబ్బులు పుట్టుకొస్తున్న సంగతి మనకు తెలిసిందే. మ్యాడ్‌కౌ, బర్డ్‌ఫ్లూ లాంటివి ఈ కొత్తజబ్బుల్లో కొన్ని.

అలాంటిదే ఓ వింత జాఢ్యం మన తెలుగుదేశానికి సోకింది" అంటూ అందరూ వింటున్నారా లేదా అని ఓసారి హాలంతా కలియజూసాడు బి.ఎల్.గం ఉరఫ్ బోడిలింగం. అందరూ వింటున్నారని నమ్మకం కుదిరాక మళ్ళీ చెప్పడం ప్రారంభించాడు.

"ఈరకం కేసులు అనేకం పరిశీలించిన శాస్త్రజ్ఞులు ఆ జబ్బు ఏమిటో కనుక్కున్నారు...."

"ఆ జబ్బుకు కారణం కనుక్కున్నారా...?" కోరస్‌గా అక్కడున్న అందరి నోట్లోంచి వెలువడిందామాట.



**హేమ సుడి**

'డ్రీమ్‌గర్ల్' అనే పేరు హేమమాలినికే బాగా అతికినట్టు సరిపోతుంది. ఆమె అద్భుతమైన అందాన్ని చూసి ఆకర్షించని వాళ్ళు వుండరు. ధర్మేంద్రతో ప్రేమలో పడకపోతే హేమ మరిన్ని సంచలన చిత్రాలలో నటించేది. ఆనాటి రాజకీయ నాయకులు మొదలు ఈనాటి వాజ్‌పేయి దాకా హేమమాలిని అందాన్ని చూసి పరవశించిన వాళ్ళే. ఇప్పటికీ నవనవలాడుతున్న హేమమాలిని తన కూతురు ఇషాని ఫీల్డులోకి దించిందిగానీ 'పండిత పుత్రిక'గానే మిగిలిపోయింది. చంద్రలేఖ సినిమాలో నాగ్ సరసన నటించిన మరో హీరోయిన్. అదే టైమంటే! సుడి వుండాలిగా.

"ఆ...కనుక్కున్నారు...ఆ జబ్బు పేరే ఇంగ్లీష్ పేషంట్..."

సూది కిందపడ్డా వినపడేంతటి నిశ్శబ్దం ఆవరించిందక్కడ.

అందరి పెదవులు "ఇం....గ్లీ...ష్.... పే.....షం.....ట్....". అంటూ ఉచ్చరించసాగాయి.

"కొంచెం వివరించగలరా...." సి.ఎం. ప్రశ్నించాడు.

"తప్పకుండా..." అంటూ ఓ గ్లాసు చల్లని నీరు తాగి తిరిగి చెప్పసాగాడు బి.ఎల్.గం.

"మనం గత అయిదారు దశాబ్దాలుగా తెలుగు భాషను మన శక్తి వంచన లేకుండా సమాధి చేస్తూ వచ్చాం. తెలుగులో మాట్లాడడం ఓ అనాగరిక వ్యవహారంగా మారింది. ఇప్పుడు మన అభిప్రాయాలు మరింత ఆధునికంగా మారాయి. హైటెక్ ఆలోచనలు చోటు చేసుకున్నాయి.

అప్పుడే నోరు తెరిచి మాట్లాడుతున్న పిల్లలు వాళ్ళ జీన్స్‌లో లోపమో ఏమో తమ తల్లిదండ్రులను ఇంకా 'అమ్మా', 'నాన్నా' అని పిలుస్తున్నారు. ఆ మాటలను విన్న ఈనాటి మోడరన్ తల్లిదండ్రులకు కర్ణకఠోరంగా ఉండడమే కాక సభ్యసమాజంలో తలవంచుకు తిరగాల్సొస్తోంది. అందుకే ఆ అవమానాన్ని భరించలేని తల్లిదండ్రులు తమ పిల్లలను కఠినంగా శిక్షిస్తున్నారు. కొండకచో పిల్లలను మట్టుబెట్టాలని కూడా ప్రయత్నిస్తున్నారు.

దీనికి కారణం తెలుగు భాషపట్ల ద్వేషం, ఇంగ్లీషు భాషపట్ల వీరికి గల అభిమానం వారినలా తయారుచేస్తోంది.

పిల్లలు పుట్టడంతోనే అమ్మా అనకుండా మమ్మీ అని పిలవాలని వీరి ఉద్దేశం...."

అక్కడున్న అందరూ ఔనన్నట్టుగా తలలాడించారు.

అక్కడున్న విద్యామంత్రి లేచి -

"మరి ఈ పరిస్థితికి విరుగుడేం లేదా...? ఈ జాఢ్యం ఇలా కొనసాగాల్సిందేనా....?" అంటూ అడిగాడు.

"ఈ జాఢ్యానికి ఈమధ్యే విరుగుడు కనుక్కున్నారు...."

"అలాగా...." అందరి మొహాల్లో రిలీఫ్ కనిపించింది.

"ఊ...నిజమే...ఆ వివరాల గురించి డాక్టర్ మెకాలే గారు వివరిస్తారు..." అంటూ డాక్టర్ మెకాలేను స్టేజ్ పైకి ఆహ్వానించాడు బి.ఎల్.గం.

మెకాలే పేరు వినగానే అందరికీ ఆ పేరు ఎక్కడో విన్నట్టుగా అనిపించింది గానీ మెకాలే ఎవరో గుర్తుకు రాలేదు అక్కడున్న వారికి.

డాక్టర్ మెకాలే లేచి -

"జెంటిల్‌మెన్...ఈనాడు సైన్సు ఎంతగానో అభివృద్ధి చెందిందన్న సంగతి మనందరికి తెలిసిందే. మనిషికి అసాధ్యమన్నది లేదు. తలను మార్చి తలను అమరుస్తున్నారు. కోరుకున్న రంగుల్లో, రూపంలో పిల్లలను కనగలుగుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మీ రాష్ట్ర ప్రజల మనోభీష్టం నెరవేరడం పెద్ద సమస్య కాదు.

అల్ట్రా స్కానింగ్ ద్వారా పుట్టబోయే బిడ్డ ఆడో మగో తెలుసుకోగలుగుతున్నాం.

మరి కొంచెం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో రోజూ కడుపులో బిడ్డకు గర్భంలో ఉండగానే బిడ్డ కర్ణభేరికి డైరెక్ట్‌గా 'మమ్మీ', 'డాడీ' సౌండ్లను వినిపిస్తే చాలు ఇక బిడ్డ పుట్టడంతోనే అమ్మా అని అరవకుండా మమ్మీ అని ఏడుస్తాడు..."

వింటున్న అందరూ హర్షాతిరేకం పట్టలేక చప్పట్లు చరిచారు. కొందరైతే హుషారుగా హుర్రే...హుర్రే అంటూ కేకలు వేయసాగారు.

* * *

మరునాడు అన్ని పేపర్ల పతాక శీర్షికల్లో

'పుట్టే బిడ్డలచే మమ్మీ అని పిలిపించుకునే అపూర్వ విధానం....' గురించి ప్రముఖంగా ప్రచురించాయి.

ఆ విధానాన్ని కనుక్కున్న డాక్టర్ మెకాలేకు హైటెక్ ప్రభుత్వం 'ఆంధ్రరత్న' ఇచ్చి సత్కరించింది.

* * *

లండన్ ఫ్లైట్‌లో వెళ్తున్న డా॥మెకాలే తన జేబులోంచి తన ముత్తాత గారైన లార్డ్ మెకాలే డైరీ తీసి చదువుకోసాగాడు...

"నేను భారత దేశానికి ఓ కొత్త సంస్కృతిని ప్రవేశ పెడుతున్నాను. ఆ సంస్కృతి ఎలాంటిదంటే మా ప్రభుత్వం పడిపోయినా, మేం ఇండియా వదిలి వెళ్ళిపోయినా ఈ జనమంతా మా సంస్కృతిలోనే ఉంటారు. మా భాషలోనే మాట్లాడుకుంటారు. మేం చచ్చిపోయినా కూడా మా భాషా సంస్కృతులు భారతదేశంలో ఎల్లకాలం ఉంటాయి...."

భారతదేశంలో ఆంగ్ల విద్యా విధానాన్ని ప్రవేశపెట్టేముందు తన ముత్తాత లార్డ్ మెకాలే రాసుకున్న డైరీలోని విషయాలు చదువుకొని తన ముత్తాత గారి భవిష్యత్ దర్శనాన్ని మనసులోనే అభినందించాడు డా॥మెకాలే.

అయితే ముత్తాతగారు ప్రవేశపెట్టిన విద్యావిధానం ఈనాటికీ మూడుపువ్వులు, ఆరుకాయలుగా విలసిల్లుతున్నా లార్డ్ మెకాలేను ఎవ్వరూ గుర్తుపెట్టుకోకపోవడం అతనికి ఆశ్చర్యం కలిగించింది. పైగా తనను 'ఆంధ్రరత్న' బిరుదిచ్చి సత్కరించడం తలచుకొని పగలబడి నవ్వుకోసాగాడు. అతని నవ్వుకుగల కారణం తెలియక ఫ్లయిట్‌లో వాళ్ళంతా అతనివైపు ఆశ్చర్యంగా చూడసాగారు. (M)

# షకలక బేబీ వసుంధర దాస్





సౌందర్యంతో బాటు అందమైన, అరుదైన గాత్రాన్ని కూడా సొంతం చేసుకుంది వసుంధర దాస్. 'షకలక బేబీ' పాటతో ఓ వూపు వూపేసింది వసుంధర. ఆమెలో యాక్టింగ్‌స్పాట్ గుర్తించి, హేరామ్‌లో ఛాన్సిచ్చాడు కమల్‌హాసన్. ఈ చిత్రంతో అందగత్తెగా కూడా పేరుబడిపోయింది. మరి ఇంతకీ గాయనిగా సెటిలవుతుందా, యాక్ట్రెస్‌గా సెటిల్ కాబోతుందో తెల్సుకుందాం.

☺ గాయనిగా చెప్పండి మీ గురించి?

పండిట్ పరమేశ్వర హెగ్డే దగ్గర హిందుస్థానీ క్లాసికల్ మ్యూజిక్‌లో శిక్షణ పొందాను. గంఘర మహావిద్యాలయ వారు నిర్వహించే క్లాసికల్ మ్యూజిక్ కోర్సులు తీసుకున్నా. గాయనిగా మారడం అనేది నా స్వప్నం... బెంగుళూరులో స్పానిష్, హిందీ, ఇంగ్లీష్, తమిళంలో పెద్దపెద్ద ఫంక్షన్స్‌లో పాడ్తూండేదాన్ని.....

☺ ఇంకా ఏవేం పాడబోతున్నారు?

ఎ.ఆర్.రెహ్మాన్ సంగీతంలోనే 'రిథమ్' అనే తమిళ సిన్మాలో పాడబోతున్నా.

☺ మరి సిన్మాల్లోకి ఎలా వచ్చారు?

మొదట - మణిరత్నంగారి దృష్టిలో పడ్డా. స్క్రీన్‌టెస్ట్ లో కొంత ఆత్మవిశ్వాసం తక్కువైంది. కమల్ ఫిలింలో పూర్వానుభవం వల్లో ఏమో బాగాచేశా అది క్లిక్ అయింది.

☺ సంగీతం నటనలలో ఏది మిమ్మల్ని ఎక్కువగా ఆకర్షించింది?

గ్లామర్ని, డబ్బుని లెక్కచేయను నా పాషన్ ఎప్పటికీ, సంగీతమే.

☺ మరి... కమల్‌తో చాలా సన్నిహితంగా, ఇంటిమేట్ సీన్స్‌లో నటించేటపుడు ఏమన్పించింది?

అఫ్‌కోర్స్ కాస్తంత ఎంబరాసింగ్ గానే వుంది. ఇదీ జాబే కాబట్టి ఇది మైండ్‌కి సంబంధించిందిగా అనిపిస్తుంది అంతే.

☺ అభిషేక్ బచ్చన్‌తో వద్దన్నారట?

హేరామ్ అప్పుడే పూర్తిచేశాను. ఇంతలో వాళ్ళనుంచి కాల్ వచ్చింది. నటనని కంటిన్యూ చేయాలా వద్దా అనే మీమాంశలో వుండి నో అని చెప్పేశా.

☺ ప్రేక్షకుల చేత ఎలా గుర్తింపబడాలనుకుంటున్నారు?

పాటపాడే నటిగా!

- పి. లావణ్య